# పాఠము 8: క్రీస్తు యొక్క పునరుత్థానములో ఉన్నశక్తి

## A. క్రీస్తు పునరుత్థానము యొక్క ప్రాముఖ్యమైన సత్యము

1. 1 కొరింథీయులకు 15:1-4 మన పాపములకొరకు యేసు మరణించుటను గూర్చి పౌలు నొక్కిచెప్పిన ప్రాముఖ్యమైన సత్యమేమిటి? (రోమీయులకు 1:1-4 కూడా చూడండి)
2. మృతులలోనుండి యేసు పునరుత్థానమును గూర్చి పౌలు ఏ సాక్ష్యమును ఇచ్చెను? 1 కొరింథీయులకు 15:5-8
3. యేసు మృతులలోనుండి పునరుత్థానమైన విషయమును గూర్చి సువార్త రచయితల వృత్తాంతములలో కొన్ని భేదములు ఎందుకు ఉన్నాయి?
4. తన మృతులలోనుండి పునరుత్థానమును గూర్చి యేసు ఏ సాక్ష్యమిచ్చెను? లూకా 24:44-46
5. పెంతెకొస్తు దినమున యేసు పునరుత్థానమును గూర్చి పేతురు ఏ సాక్ష్యమిచ్చెను? అపొస్తలుల కార్యములు 2:22-24

## B. యేసు పునరుత్థానము యొక్క ప్రాముఖ్యత

1. 1 కొరింథీయులకు 15:12-19 క్రైస్తవునికి యేసు మృతులలోనుండి పునరుత్థానమగుట ఎందుకు ప్రాముఖ్యమైనది?
2. యేసు పునరుత్థానమును గూర్చి పేతురు కొర్నేలీయునికి ఏ ప్రకటన చేసెను? అపొస్తలుల కార్యములు 10:36-40
3. 1 కొరింథీయులకు 15:20-23 యేసు పునరుత్థానము "ప్రథమఫలము"గా ఉండుట యొక్క అర్థమేమిటి? సాధారణ పునరుత్థానము ఎప్పుడు జరుగును?
4. ఆయన మహిమతో వచ్చునప్పుడు "క్రీస్తులో మృతులైనవారి" పునరుత్థానమును గూర్చి అదనపు ప్రేరేపిత సమాచారమును ఎక్కడ కనుగొనగలము? 1 థెస్సలొనీకయులకు 4:13-17
5. మృతుల పునరుత్థానమును గూర్చి యేసు మార్తకు ఏ భరోసా ఇచ్చెను? మార్త ఎలా స్పందించెను? యోహాను 11:23-27

## C. మన పునరుత్థాన శరీరములు

1. 1 కొరింథీయులకు 15:35-43 మన పునరుత్థాన శరీరములు మన ప్రస్తుత శరీరములకంటే ఏ విధముగా భిన్నముగా ఉంటాయి?
2. ఫిలిప్పీయులకు 3:20-21 పునరుత్థానము తరువాత యేసు యొక్క "మహిమగల శరీరము" ఏ విధముగా ఉండెను? (లూకా 24:36-43, యోహాను 20:27 మొదలైనవి)
3. ఇకమీదట అనారోగ్యముగాని పరిమితులుగాని లేని మహిమపరచబడిన శరీరమును కలిగియుండుటను గూర్చి మీ ఆలోచన ఏమిటి?

## D. అమర్త్యత్వము యొక్క వరము

1. విమోచింపబడినవారు అమర్త్యత్వము అనే వరమును ఎప్పుడు పొందుదురు? 1 కొరింథీయులకు 15:51-57
2. మన మహిమగల భవితవ్యమును దృష్టిలో ఉంచుకొని, పౌలు తిమోతికి ఏ విజ్ఞప్తి చేసెను? 1 తిమోతికి 6:11-16

## E. రెండు పునరుత్థానములు

1. మృతులలోనుండి రెండు పునరుత్థానములు ఉండునని యేసు బోధించెను. యోహాను 5:28-29
2. శిక్షకు సంబంధించిన పునరుత్థానములో లేపబడువారికి ఏమి జరుగును? ప్రకటన 20:4-9
3. శిక్షకు సంబంధించిన పునరుత్థానములో లేపబడువారి విషాదకరమైన అంతమును మనము ఎలా తప్పించుకొనగలము? యోహాను 3:16, 2 పేతురు 3:9, రోమీయులకు 10:13 మొదలైనవి.